

ఆర్. పద్మనాభన్ వారి
రాజేశ్వరి
నవయుగ రిలీజ్...


మహబూబ్ ప్రొడక్షన్స్

ఆన్

★ దిలీప్‌కుమార్
★ నిమ్మి, నదీరా
★ ప్రేమనాథ్

నటించిన

పంచరంగుల చిత్రం



డైరెక్టరు :

మహబూబ్

★


మ్యూజిక్ :

నౌషద్

★

కెమెరా :

ఇరానీ



నవయుగ ఫిలిమ్సు, విజయవాడ.

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2.

రాజేశ్వరి నటీనటులు

మాధురీదేవి	చంద్రావళి
శ్రీరంజని (జూనియర్)	రాజేశ్వరి
కనకం	చంద్రిక
మంత్రవాది శ్రీరామమూర్తి	విజయుడు
గోవిందరాజుల సుబ్బారావు	మందారుడు
లంకా సత్యం	శకారుడు
రేలంగి	వికారుడు
వంగర, గిడుతూరి, వెంపటి	మంత్రులు

ఇంకా అనేక నటీ నటులు.

★

టెక్నిషియన్సు

డైరెక్షన్ & స్క్రిప్టు ఆర్. పద్మనాభన్

మాటలు, పాటలు	బలిజేపల్లి, గిడుతూరి, అనిసెట్టి
సంగీతం	ఓగిరాల రామచంద్రరావు
ఫోటోగ్రఫీ	టి. మార్కోని
బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్	లీల, జిక్కి, కోమల, గానసరస్వతి, మాధవపెద్ది, నాగేశ్వరరావు
అసిస్టెంట్స్	గిడుతూరి సూర్యం, జె. వి. సామి.
ప్రొడక్షన్ మేనేజర్సు	మాణిక్యవాసగర్, రాజన్, రాజగోపాలన్
ఎడిటింగ్	వి. పి. నటరాజ మొదలియార్
సౌండ్	గోవిందసామి

మోడరన్ సినీ లేబరేటరీస్, నెప్ట్యూన్ స్టూడియో

రాజేశ్వరి

★

కథాసంగ్రహము

కోసలదేశ మహారాజు మంధారుడు. అతని కుమార్తె రాజేశ్వరి, చెలికత్తె చంద్రికతో ఒకరోజు గుర్రపుబగ్గీలో ప్రయాణంచేస్తుండగా గుర్రాలు బెదిరి వెర్రిగా పరుగెత్తాయి. విజయుడనే యువకుడు సాహసించి అతి కష్టం మీద బండినాపి రాజేశ్వరిని రక్షిస్తాడు. వాళ్ళిద్దరి చూపులు కలుస్తాయి. పరస్పరం ప్రేమించుకుంటారు. చేసిన సహాయానికి ప్రేమచిహ్నంగా ఒక ఉంగరాన్ని రాజేశ్వరి విజయుని కిస్తుంది. కోసల వస్తే తన తండ్రివద్ద ఉద్యోగం యిప్పిస్తానని కూడా హామీ యిస్తుంది. రాజేశ్వరి వెళ్ళిపోతుంటే విజయుడు విచారంగా వీడ్కోలిస్తాడు. విజయుని పెంపుడు తండ్రి దూరం నుంచి యీ దృశ్యాన్ని చూస్తాడు. సంతోషిస్తాడు. విజయుణ్ణి అడవిలో తమ నివాసానికి తీసుకువెళ్తాడు.

వెన్నెలరాత్రి. విజయుడు విరహవేదనతో ప్రేయసినితలుస్తూ మాండలిన్ వాయిస్తుంటాడు. అదేసమయంలో, రాజేశ్వరి రాజప్రాసాదంలోని కొలనులో చెలికత్తెల్తో, నావలో విహరిస్తు ప్రేమగీతిక లాలపిస్తుంది. వృద్ధుడైన మందారరాజు, అతని రెండవభార్య చంద్రావళి రాజభవనంలోంచి రాజేశ్వరిని చూస్తారు. ఆమెలో వచ్చిన మార్పు గ్రహించి త్వరలో రాజేశ్వరికి మంచి వరుని చూడాలని మందారుడు భార్యతో చెప్తాడు. అరచేతిలో ఆణిముత్యం ఉండగా పరాయి సంబంధం చూడటందేనికని, రాజేశ్వరికి అన్నివిధాలా తగిన వరుడు తన తమ్ముడు శకారుడే అని రాణి అంటుంది. కాని మందారుడు ఒప్పుకోడు. ఎలాగయినా రాజేశ్వరిని తన తమ్ముడికిచ్చి వివాహం చేసి రాజ్యాధికారం చేబట్టాలని చంద్రావళి నిశ్చయిస్తుంది

కోసలరాజ్యం వెళ్ళి, రాజేశ్వరి సహాయంతో మందారరాజు కొలువులో ఉద్యోగం సంపాదించుకోవాలన్న కోరిక విజయుడు వల్లభునితో చెప్తాడు. వల్లభుడు అందుకు అంగీకరిస్తాడు. తాను అవంతి మహారాజు జయచంద్రుని అంగరక్షకుడనీ, ఆయనతమ్ముడు ప్రతాపుడు రాజ్యకాంక్షావేశంతో దారుణంగా తన అన్నగారిని చంపి ఆ నేరాన్ని తనపై అన్యాయంగా మోపాడనీ, ఆ కారణంచేతనే తానా అడవుల్లో నివసిస్తున్నానని వల్లభుడు విజయునితో చెప్తాడు. విజయుడు తన కుమారుణ్ణన్న సంగతి ఎవ్వరికీ తెలియ

కూడదనికూడా చెప్పి, తన ప్రభువుకత్తిని విజయునికిచ్చి దీవించిపంపుతాడు.

విజయుడు మందారరాజు ఆదరంతో ఆయనకు అంగరక్షకుడుగా నియమింపబడుతాడు. రాజేశ్వరీ విజయులమధ్య ప్రేమ పెంపొందుతుంది. విజయుడే రాకుమారికి తగిన వరుడని మందారుడుకూడా సంతోషిస్తాడు. కాని మహారాణి చంద్రావళి తమ్ముడు శకారుడు, అతనిమంత్రి వికారుడు ద్వారా ఎప్పటివార్తలు అప్పుడే తెలుసుకుంటూ, తన దారికి అడ్డంగా నిలిచిన విజయుణ్ణి నాశనం చెయ్యాలని కృతనిశ్చయురాలవుతుంది. రాజేశ్వరి విజయునికి పంపిన లేఖను మాయోపాయంగా సంగ్రహించి, అందులో కొన్ని మార్పులు చేస్తుంది. ఆరాత్రి విజయుడు రాజేశ్వరిని కలుసుకోవడానికి బదులు మహారాణి చంద్రావళిని కలుసుకొని చకితుడౌతాడు. వయోవృద్ధుడైన మందారరాజువల్ల తనకు సుఖం లేకపోవడంచేత, వలపునటించి విజయుణ్ణి వలలో వేసుకుందామని రాణి ప్రయత్నించి విఫలమౌతుంది. విజయుడామెను కోపంతో నెట్టేస్తాడు. చంద్రావళి సహాయం కొరకు గట్టిగా అరుస్తుంది. మహారాజు వస్తాడు. దొంగ ఏడుపుతో రాజును కౌగలించుకొని, విజయుడు తనశీలాన్ని భంగం చెయ్యడానికొచ్చాడని విందిస్తుంది. మహారాజుకు సరియైన సమాధానం చెప్పలేకపోతాడు విజయుడు. మర్నాడు విజయుణ్ణి విచారించి శిక్షవేసి కొరడాల్తోకొట్టి గుర్రానికికట్టి దేశంనుండి తరిమేస్తారు.

విజయుణ్ణి వెళ్ళగొట్టినా రాజేశ్వరి పెళ్ళివిషయంలో రాజువద్ద రాణీ ఆటలు సాగలేదు. అందుచేత విజయుడు ఆపదలో ఉన్నాడని, అడవిలో కొందరు అతన్ని కాపాడారని, రాజేశ్వరికోసం అతను కలవరిస్తున్నాడని ఆమె రాకపోతే ప్రాణాపాయం కలగవచ్చునని, మార్గం చూపడానికి మనిషి వెలుపల ఉన్నాడని రాణీ ఒక ఉత్తరం కల్పించి, రాజేశ్వరిని రాజభవనం బైటికి రప్పించి ఒకకోటలో ఖైదుచేస్తుంది. రాజేశ్వరిని భయపెట్టి శకారునితో పెళ్ళికి అంగీకరించమని బలవంతం చేస్తారు. ఆమె నిరాకరిస్తుంది. రాణి కుట్రలను రాజుగారితో చెప్తానని తిరగబడుతుంది. చంద్రావళి కోపంతో రాజేశ్వరిని కొడుతుంది. ఆమెకు బుద్ధి వచ్చేవరకు ఆకోటలోనే మగ్గాలని ఆజ్ఞాపించి వెళ్ళిపోతుంది.

అపరాధి అయిన విజయుణ్ణి కలుసుకోవడానికి రాజేశ్వరి వెళ్ళిందని అందుకు చంద్రికవద్దనున్న ఉత్తరమే నిదర్శనమని మందారునితో రాణీ చెబుతుంది. చంద్రిక రాజుగారికి ఉత్తరం యిస్తుంది. రాజు అది చదివి ఆగ్రహం పొందుతాడు. రాజేశ్వరిని తీసుకొస్తే శకారుడికే ఆమె నిచ్చి వివాహంచేస్తా

వని రాజు శకారునికి వాగ్దానమిస్తాడు. శకారుడు రాజేశ్వరికోసం వెళ్తాడు. రాజేశ్వరి ఒక కిటికీనుండి కోటలోనుంచి తప్పించుకొని పారిపోతుండగా శకార వికారులుచూచి వెంబడిస్తారు. వేరే మార్గంలేక రాజేశ్వరినదిలోదూకి మాయమవుతుంది. శకార వికారులు ఆమెను వెదుక్కుంటూ గట్టునే వెళ్తారు. నదీ ప్రవాహంలో కొట్టుకొస్తున్న రాజేశ్వరిని ఒక బెస్తవాడు కాపాడి యింటికి తీసుకెళ్తాడు. ఆమెకు యిక్కడకూడా కష్టా లెదురౌతాయి. తనను పెళ్ళిచేసుకొమ్మని బెస్తవాడు అడుగుతాడు. అతను యింటలేని సమయంలో రాజేశ్వరి తప్పించుకొని పారిపోతుండగా బెస్తవాడుచూచి వెంబడిస్తాడు. పట్టుకుంటాడు. ఆ సమయంలో శకార వికారులు దూరంనుంచిచూచి పరుగున వస్తారు. రాజేశ్వరిని రక్షించి నియంత ప్రతాపుడు పరిపాలిస్తున్న అవంతికి తీసుకెళ్తారు.

గుర్రానికికట్టి తరిమివేయబడ్డ విజయుణ్ణి అడవిలో దేశదిమ్మర్లు కాపాడతారు. అతనికి సేవచేసి ఆరోగ్యం సమకూర్చుతారు. వారి నాయకురాలి కుమార్తె జీలా విజయుణ్ణి ప్రేమిస్తుంది. తన అభిప్రాయాన్ని విజయునితో వెలిబుస్తుంది. ప్రేమవల్లే తానాస్థితికి వచ్చానని, తన హృదయం యిదివరకే రాజేశ్వరి కర్పించానని విజయుడు జీలాతో చెప్తాడు. ఆమెను సోదరిగా ప్రేమిస్తున్నాననికూడా చెప్తాడు. విజయుడు ఒక మహారాజు కుమారుడనీ, త్వరలోనే యితను మహారాజౌతాడని జీలాతల్లి జోస్యంచెప్పి అతని గౌరవార్థం ఒక విందుచేసి తనవారితో నృత్యప్రదర్శనాలిప్పిస్తుంది. ఆ సమయంలో వల్లభుడు విజయుణ్ణి వెదుక్కుంటూ అక్కడకి వస్తాడు. కోసల రాజ్యంలో తెలుసుకున్న దాన్నిబట్టి వల్లభుడే జయచంద్ర మహారాజును హత్య చేశాడని నిందిస్తాడు. వల్లభుడు విజయుని జీవిత రహస్యం వెల్లడిచేస్తాడు. విజయుడు జయచంద్ర మహారాజు కొడుకేనని, తాను అతన్ని ప్రతాప్నుండి కాపాడి అడవిలో అష్టకష్టాలుపడి పెంచానని వల్లభుడు చెప్తాడు. నిజం తెలుసుకున్న విజయుడు వల్లభుని క్షమార్పణకోరుతాడు. తన తండ్రినిహత్య చేసిన ప్రతాపుపై పగతీర్చుకుంటానని ప్రతిజ్ఞచేస్తాడు విజయుడు. నాటక బృందంగా అవంతికి వెళ్ళాలని నిశ్చయించుకుంటారు.

విజయుడు ప్రతాపునిపై ఎలా పగదీర్చుకున్నది, రాజేశ్వరి విజయులు తిరిగి ఎలా కలుసుకొనేది, ప్రభుభక్తి పరాయణుడైన వల్లభుడు, నియంత ప్రతాపుని చేతిలో ఏవిధంగా చనిపోయింది తెరపై చూడండి.





రాజేశ్వరి:- ఓహోహో
పున్నమ రేయీ...
ఏమోయి మామ, జాబిలి మామ
ఎవ్వరి తోనోయ్ దాగిలి ఆట
ఎవ్వరి తోనోయ్ నీ సయ్యాట
ఎవరి పైనోయ్ ప్రేమ ॥ఓ ..పున్నమ రేయి॥

అంబర వీధి తారా రాణీ
యమునలోని కల్వల రాణీ
యువ మనోహర
ఎవరి పైనోయ్ ప్రేమ ॥ఓ...పున్నమ రేయి॥

రివ్వున దోలే, పువ్వులగాలీ
యమునా నదిలో తరగలడోలి
అంచల త్రోడి, ప్రేమ నగరికి
జీవన యాత్రా, పోవుదము
వడిపోనీయరే నావ వడిపోనీయరే॥ ఓ...పున్నమ రేయి॥

— బలిజేపల్లి.

సైనిక గీతం (Marching Song)

జై పతాక నిలపరా సోదరా
జై శాంతి పతాక జై ॥ జై ॥



రణ విదారిణీ, హింసా నివారిణీ
భయ వినాశినీ, అభయ ప్రదాయినీ
భావించీ, సేవించీ
సాధించీ, ప్రశాంతి నిలుపుడీ
శాంతి భంగకరులనింక ,సైపమూమూ
దురాక్రమించు వారినీ, జయింతు
జగమున, శాంతికే, విజయమూ॥ జై॥

ధర్మశీలనా, దయాను పాలనా
గీతాబోధనా, ఆహింస సాధన,
అగ్నినైన, నార్పజాలు శాంతి దేవత
లలిత మంద హాసము సుధా వికాసము
శాంతి శాంతి ॥ జై ॥

— బలిజేపల్లి.

శకార:— ఆడదానికి తోడు మగా డొక్కడుండాలి
మగవానికి నీడ, ఒక్క ఆడ దుండాలి
ఆలు మగలు ఒకరి కొకరు తోడు నీడగావాలి
ఆడ మగా లేకపోతే అసలు జగమేఖాళీ ॥ఆడ॥

మహారాజుకైనా, బిచ్చాల మారికైనా
గంతకుతగు బొంత, ఒక సొంత కాంతయుండాలి
వున్న వాళ్ళనల్లా, యముడూడ్చుకు పోతాడు
గిట్టించే పనివాడిది, పుట్టించే పని మనది ॥ఆడ॥

పంతగించి ఒకరికి పది మందిని పుట్టించాలి
పుట్టించాలంటే మన పెళ్ళి చేసుకోవాలి


పెళ్ళిళ్లే లేకపోతే, బ్రహ్మసృష్టి ఖాళీ
సృష్టి శూన్యమైపోతే, ప్రజాకోటి ఖాళీ ||ఆడ||
ఓ వన్నెలచిన్నలదాన, నే యీడూ జోడూ గానా
నీకూ నీ వారు లేరు, నాకూ నా వారు లేరూ
నీకై నన్ను, నాకై నిన్ను, బ్రహ్మే సృష్టించాడు
నీవు యిష్టపడితే, నేను పెళ్ళి చేసుకుంటాను. ||ఆడ||

— బలిజేపల్లి.


విజయ:- అహా యీ లతాంగి ప్రేమ - కళా జీవనంబుగా
చెలితోడ మాటలాడే - తరి ఎన్నడో ||అహా||
కన్నుల విందా, కళలకు పొందా
కన్నియ మోమే, రాగభోగ త్యాగసీమ ||అహా||
ఈ ప్రియురాలి అనురాగమే, రాజ్యము
ఈ రమణి మెనా, రాగభోగ త్యాగసీమ ||అహా||

— బలిజేపల్లి.

నావికులు:- బ్రతుకుబాటలో
భయమేలా ధైర్యమే ప్రధానం
పయనించసాగె, పడవముందుకు
పదవోయ్ జీవిత పథమందూ ||బ్ర||



రాజేశ్వరి:- విలాసమైనా, వింతవలపులో
జీవనమే యిక హాయీ,
గట్టులొరసి పొంగారు ప్రేమలో
జంటగలసి పయనించు వేళలో
సంతసమే మనదోయీ
జీవనమే యిక హాయీ



విజయ:- మనోవిహారీ!

మరులు గొల్పు యీ
మలయ పవనమే హాయీ!
సాగినపూలా సోయగాలా
పూచిన వెన్నల శోభలోనా!
సుఖమందే మనహాయీ
జీవనమే యిక హాయీ!

నావికులు:- బ్రతుకుబాటలో భయమేలా ధైర్యమే ప్రధానం.

రాజే:- ఓ ..జగమంతా మరిపించు ప్రేమా!
ఓ...మన హృదయాలే ఏకమానులే.

విజయ:- మనసునసాగిన ఆశయేనా
నేటికి మన సంతోషమే, మన-ప్రేమకు సాఫల్యమేనా

రాజే:- అమర ప్రేమవాహినిలో - సాగునులే మన జీవననావ
సంతోషం మనదోయీ - జీవనమే యిక హాయీ

రాజేశ్వరి అండ్ విజయ:-
విలాసమైనా వింతవలపులో - జీవనమే యిక హాయీ
గట్టులొరసి పొంగారు ప్రేమలో-జంటగలసిపయనించు వేళలో
సంతసమే మన దోయీ - జీవనమే యిక హాయీ

నావికులు:- బ్రతుకుబాటలో భయమేలా ధైర్యమే ప్రధానం.

—అనిసెట్టి అండ్ గిడుతూరి.

వికార:- మిఠాయి కొట్టూ పెడదాం, జిలేబి లడ్డూ చేద్దాం
ప్రేమపాకమున ముంచుకుతిందాం, రంగులచిలకా రావే
ఓ వలపుల కలకీ రావే, నా - చిలకలకొలికీ రావే!

చంద్రిక:- తీపి మిఠాయి తయారుచేసే వంటలక్క నేతానా
ప్రేమకోసమై అంగడిపెడితే ప్రేమకు తీరిక ఏదోయ్
ఆ పెట్టుబడే పోతుందోయ్-నీ పిచ్చితలంపే మానోయ్

వికార:- నూనె మిఠాయి చేద్దాం, నేతి మిఠాయిగ అమ్మేదాం
పెట్టుబడికి కొదువేమిటి పిల్లా ప్రేమకింకలోటేమిటి!
ఇక పెండ్లి చేసుకుందామే!

చంద్రిక:- డబ్బులేని వ్యాపారమెందుకోయ్ డాబులెందుకోయి
పెండ్లీ వద్దూ ప్రేమావద్దూ పిచ్చిమానవోయికుర్రోడా
ఈ వేషాలెందుకు వెర్రోడా!

వికార:- నే వేషంమార్చి, ముక్కుమూసుకొని
విశ్వామిత్రుడనై తపస్సు చేస్తానే,
చంద్రికా!నన్నిక మర్చిపో, సెలవుపుచ్చుకో, పో,పో,పో,

చంద్రిక:- నీవు విశ్వామిత్రుడవైతే - నే మేనకనై దరిరానా
పిలుపులతో కనుసైగలతో - నవ్వులతో కడునాట్యంతో
దొంగ తపస్సు భంగంచేసి - పిల్లతల్లినిగానా

రాజేశ్వరి:- ప్రియతము - దరిజేరే, సమయము, సమకూరె
మధురములగు ఆశలు మదినూగే
హృదయము వేగిరింపసాగే ॥ప్రి॥
వలపులు విరాళింప పలుకునా
తలపులు సమేళింప మెలగునా
కరముల గిలీగింత కొలుపునా
మనోహరుడు కౌగిలి తమినలరునా ॥ప్రి॥

విజయ:- ఓ. ఓ. ఓ. - ఈ సుమమాలిక నా ప్రియురాలి
వేణికి పరిమళ వెలయించునా - మదినలరించునా ॥ఈ॥
నాకై నాచెలి వేచి - చూచునె కనుగవ సాచి
తరి చేకూరునా, నను దరిజేరునా, - మది తమిదీరునా
చెలి నేలుదునా, మరునేలుదునా ॥ఈ॥

చంద్రావళి:- అహహదారికే చిలుకా-నామటుమాయలవలలో
నాయధికారములోన - ఉంచద, వంచెద
పొగరార్చెదను, పరిమార్చెదనూ॥

— బలిజేపల్లి.

చంద్రావళి:- లాలలీ, లాలలీ, లాలలీ
ఆహా అందం, అద్భుతమే; లాలలాలలమ్,లాలలాలలమ్
ఆనందం, ఆనందం, లాలపంపమ్ ॥ లా ॥

లోకాన రేయిని తరిమివేయూ
సూర్యుని మించు, నీ సౌందర్యమే.
నీ వయసు, నీ సొగసు, నినుచూసిన
ఏనారీ, లోలోన, నినుకోరదోయ్
ఎవ్వారి వెతికేవోయీ, లాలలాలలమ్, లాలలాలలమ్
ఆనందం, ఆనందం, లాలపంపమ్ ॥ లాలలీ ॥

పొంగే నాయౌవనమే, అవలోకించీ
సాపతియే ముదుసలిగా మదిలో నెంచి
తీరని నాకోరికలే, తీర్చుటకేనా
వచ్చితివా, నడిరేయి, వలపులరాజా
రారావోయి నా జతగా
లాలలాలలమ్, లాలలాలలమ్
ఆనందం, ఆనందం, లాలపంపమ్ లా॥ లలీ ॥

—అనిసెట్టి అండ్ గిడుతూరి.

జీలా:- చూడు చూడు నాలో సిగ్గు
నీకై తొంగి చూసె నోయ్



ముద్దు పట్టి వంటి ఆశ
నిన్ను చేరవచ్చెనోయ్ ||చూ||
నిన్ను చూడ గానే నాలో
మెరిసేనే తలపేలనో
విరిసేనే వలపెందుకో
నిన్ను చూసి మోహమంది
నాట్యమాడు నామదీ

సాటిలేని సౌఖ్యమందు
కోర్కె గలిగి యున్నదోయ్ ||చూ||
కన్నులందు కాంతి గంటి
కాంక్షలో నేనుంటి నోయ్
ఈడు జోడు కూడె మనకు
తోడు జేర వేలనో
పంతమేల చేయికలిపి
చెంత జేర వెలనో
సరసమాడి సంతసాన
స్వర్గసుఖము నొందగా||

— అని సెట్టి అండ్ గిడుతూరి.

జిప్సీసు అండ్ జీలా:- ఆయో, పికిమాయో అబుకాయో
తురు జాయితో, రోమిహో రియో
మారి కోమారి జోరియో, డోరియో ఆయశారహీ
జోకి మురుసాకి ఎకియో
రతికరం బాయికు మల్లో
తుమర అంబాల మముల్లో

జంకి, జడికి, లలికిలి, తుమ్కి,
జౌకి, జిమికోయి, షాముకయీా, జింతామిరో
తాకాంచి, జూమి, కామి, మోడి, లాలి, డోమిరో
రతికిపలి, షము షకిడుజూలీ, పసంతి, రూపికి
కముకు, ముకు, లూడియో, నమునకితర్ కోడియో
లనలిత కుమజూమ, లివలత రిమకమ
జూకు జూకు డుముడము డరపురు, లివలత
అంబులియో, కుయిలంపలికి, జోడుతుయో, జామునకీ
రమాలి, జంగీ, లూకి, చూంగీ షాదీ. హాయో
లల్లలాలి, లల్లలాలి, లల్లలాలి! కుషీ
డల్డల్లలాలి, డల్డల్లలాలి
ఆపిలియో కుర్కాపిలియో ॥ఆ॥

— టి. కె సుందరవాద్యార్.

రాజేశ్వరి:- మొరాలింపరారా, నా మొరాలింపరార
దయామయుల్ ధరలో లేనేలేరా ॥మొ॥
అనాధనై ఈ పాపిచే
బలికిగురియై, పోవగా
విపన్నురాలిగ, బ్రోవగా, రా రా ॥మొ॥
సుఖాశలెన్నో, వ్రూరితి
ప్రియుని సుఖము, కోరితి
నాయాశలెల్లా, నాశమాయెగా ॥మొ॥
జీవమున్న దాక, ఆశ
పాశము, విడిపోవునా
నిరాశయేలా, దైవమే లేడా ॥మొ॥

— బలిజేపల్లి

నాట:- షోకైన టముకు టమా
తిల్లానత్తా ధిమిధిమితా
బలే బలే నాటకాలు వేస్తామూ, అయ్యా
సొంపైన వేషాలు, ఇంపౌ తమాషాలు
గుమ్మారాజా అమ్మారాణీ చూడండీ ॥హై॥
అయ్యా, వినండి, ఆశ్చర్యంగ
వింతైన ఆటలు రమ్యంగ
పెపే పెపే హు.....

కుట్రలు చేసేవారి
గుట్టంతా బైట పెట్టు
నాటక మాడెదమయ్యా !
కలకలగా కంటికి తళతళగా
దేశకాలమునకు సరిగ ఆడెదమూ, అయ్యా !
భ్రమియింప ఊరిలో డేరా వేసీ
ఆడుతాము నాటకాలు రారండి! అయ్యా!

—అనిసెట్టి అండ్ గిడుతూరి.



నాటకబృందం: నాట్టుకు నలమ్ నాడుదోమ్
నాతల్లీ, నాతండ్రీ, చూడూ
నల్లోరు, వికుందు, నింజ్గళ్ కు తరుందు
ఇల్లినోడి, గీతెహాడీ, ఆడువేను
తళక్, తళక్, తళక్, తళక్ జిల్
ఎక్ బె, తిరోన్, చార్, పాంచ్, ఛే॥

—యం. పి. శివన్.

★

ఆన్
నిర్మాణగాథ

ఆన్ షూటింగు ఒకటిన్నర సంవత్సరంపాటు స్టూడియోలో రాత్రి పూటజరిగింది. సంవత్సరంపాటు ప్రకృతిదృశ్యాల షూటింగ్ జరిగింది.

ఆర్టు డైరెక్టరు అనేకరంగులలో అసంఖ్యాకమైన చిత్రాలంకరణతో కనులపండువగు అత్యంత సుందరమైన సెట్టింగులు, స్వప్నదృశ్యాలు, సృష్టించాడు. ప్రతి సెట్ షూటింగ్ రెండు నెలలు పట్టింది.

ఒక ప్రత్యేక సెట్టింగ్, "మృగరాజు నివాసం" — షూట్ చేయవలసి వచ్చింది. సింహాలు మొదట కెమేరాముందు నిలబడక సెట్ మొత్తం కూల ద్రోశాయి. సెట్ మరలనిర్మించారు. ఈదఫా సింహాలు తమధర్మాన్ని చక్కగా నెరవేర్చుకున్నాయి.

కథనుబట్టి యొక పెద్దయుద్ధరంగం షూట్ చేయటానికి రెండుమాసాలు పట్టింది. వేలకొలదిఎక్స్ట్రాలు, వందలకొలది గుర్రాలు, ఒంటెలు, అసంఖ్యాక జనసమూహం ఈ "యుద్ధరంగం"లో పాల్గొన్నారు. దుమ్ము మేఘాలతోకప్ప బడిన ఆ బ్రహ్మాండమైన "యుద్ధరంగం" చూడవలసినదేగాని చెప్పనలవిగాదు.

సుందరమైన ప్రకృతి దృశ్యాలకొఱకు, మెహబూబ్ తన బృందంతోను, యంత్ర సామాగ్రితోను దూరపు అడవులలోనికి బయలుదేరాడు.

కడురమ్యమైన సూర్యోదయ, అస్తమయాది సుందర దృశ్యాలు, వాటి సహజ వర్ణకాంతులలో తీయబడ్డాయి.

అడవి మృగాల భయంకర ఘీంకారాలమధ్య, విషసర్పాలు, కీటకాలతో అహర్నిశలు పెనగులాడుతూ, మహబూబ్, నౌషద్, ఇరానీలు, ప్రకృతిమాత పెట్టే బాధలను ఓర్పుతో సహించుతూ నిద్రాహారాలు నిరసించి, చలనచిత్ర చరిత్రలో కని విని ఎరుగనంతగా ప్రేక్షకులను భయసంభ్రమాలలో ముంచెత్తే బ్రహ్మాండమైన ఒక "సైనికదాడి"దృశ్యం షూట్ చేయబడింది.

ఆన్కథ మహోజ్వలంగా కూర్చబడ్డ ఒక ముత్యాలమాల!

భారత చలనచిత్రసీమలో ప్రథమ పంచరంగులచిత్రం "ఆన్" నిర్మాణ గాథలో ఇదొక చిన్న అధ్యాయం మాత్రమే!

నటీ నటవర్గం దిలీప్, ప్రేమ్‌నాథ్, నిమ్మి, నదిరా, ముఖ్రి, మురాద్‌ల ఐక్యకృషి, అంతులేని శ్రమఫలితంగా ఉద్భవించిన "ఆన్" వినయపూర్వకంగా మీ ఆనందం, ఆదరంకొరకు సమర్పించబడుతూంది!!!